క్లుప్తంగా

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ



నడికూడ: పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం నడికూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 87 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఈదునూరి రవీందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు అచ్చ సుదర్శన్, ప్రధాన కార్యదర్శి కట్టు కోజ్వల సతీష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



దామెర : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దామెర కట్టయ్య సతీమణి, బుధరావుపేట మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేందర్ తల్లి సారమ్మ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ నాయకులు సారమ్మ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో మండల పార్టీ అధ్యక్షుడు మన్నెం ప్రకాశ్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పోలెపాక శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి దుర్శెట్టి భిక్షపతి, నాయకులు సదిరం పోచయ్య, నల్ల సుధాకర్, రవి, కృష్ణ, లింగయ్య, కరుణాకర్ తదితరులు ఉన్నారు.

సీఐగా బాధ్యతలు చేపట్టిన విశ్వేశ్వర్



ధర్మసాగర్: స్థానిక ఎస్‌హెచ్‌ఓ(సీఐ)గా డి. విశ్వేశ్వర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. జనగాం జిల్లా పాలకుర్తిలో విధులు నిర్వహిస్తున్న ఆయన బదిలీపై ధర్మసాగర్‌కు వచ్చారు. ఇక్కడ సీఐగా పని చేసిన శ్రీధర్‌రావు వరంగల్ మహిళా పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐకి ఎస్సైలు,ఏఎస్సైలు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

మార్చిలో ఆర్ట్స్ కళాశాలలో జాతీయ సదస్సు



కేయూ క్యాంపస్: మార్చి 27, 28వ తేదీల్లో రెండు రోజులపాటు హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సదస్సు నిర్వహించనున్నారు. తెలంగాణ స్టేట్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఫిన్‌టెక్ విప్లవం – డిజిటల్ యుగంలో ఆర్థిక సేవలను పునర్నిర్మించడం అనే అంశంపై నిర్వహించనున్న సదస్సుకు సంబంధించిన పోస్టర్లను కేయూ వీసీ తాటికొండ రమేష్, కళాశాల ప్రిన్సిపాల్ బన్న అయిలయ్య, వైస్ ప్రిన్సిపాల్ హనుమంతు, పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ రాజు, సెమినార్ డైరెక్టర్ మాదాసి కనకయ్య, అధ్యాపకులు శుక్రవారం ఆవిష్కరించారు.

శ్వేతార్క ఆలయంలో గంధోత్సవం

కాజీపేట: అమావాస్యను పురస్కరించుకుని పట్టణంలోని స్వయంభూ శ్వేతార్క మూలగణపతికి అర్చకులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు సమర్పించిన 108 కిలోల పసుపుతో శ్వేతార్కుడికి అభిషేకం జరిపించారు. ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకుడు ఐనవోలు రాధాకృష్ణశర్మ, సాయికృష్ణశర్మ ప్రత్యేక అభిషేకాలు, సహస్ర నామార్చనలు, దుర్వాహోమం, నాగదండం పూజలు నిర్వహించారు. ఆస్థాన వ్యాఖ్యాత శనిగరపు రాజ్‌మోహన్, కార్పొరేటర్ జక్కుల రవీందర్‌యాదవ్, గంగుల రాజిరెడ్డి, పిల్లల కుమారస్వామి, తేలు సారంగపాణి, మేకల కేదారియాదవ్, పూజారి సాయికృష్ణశర్మ పాల్గొన్నారు.

రేపు పద్మశాలి వివాహ పరిచయ వేదిక

కాజీపేట అర్బన్: పద్మశాలి వివాహ పరిచయ వేదికను వరంగల్‌లోని కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించనున్నట్లు తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కోడం రవిప్రకాష్ తెలిపారు. హంటర్‌రోడ్డులోని నేత హాస్టల్‌లో శుక్రవారం ఏర్పాట్లు చేసిన సమావేశంలో వివరాలు వెల్లడించారు.

మహాసభలను విజయవంతం చేయండి

● టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపతి

కమలాపూర్: ఈ నెల 11, 12 తేదీల్లో ఖమ్మంలో నిర్వహించే విద్యా, వైజ్ఞానిక మహాసభలకు ఉపాధ్యాయులు, మేధావులు, విద్యావంతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నన్నెబోయిన తిరుపతి, రాష్ట్ర కార్యదర్శి రావుల రమేష్, సీనియర్ నాయకుడు పిల్లల జయప్రకాష్ కోరారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) ఆధ్వర్యంలో కమలాపూర్ మండలంలోని భీంపల్లి జెడ్పీ హైస్కూల్‌లో అంబాల, శ్రీరాములపల్లి, మాదన్నపేట, శనిగరం గ్రామాల్లోని ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో శుక్రవారం ఉపాధ్యాయులతో సమావేశాలు ఏర్పాటు చేసి రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక మహాసభల వాల్‌పోస్టర్లు ఆవిష్కరించి మాట్లాడారు. 'అంతరాలు లేని విద్య ప్రజల హక్కు, ప్రభుత్వ బాధ్యత' ప్రధానాంశంగా కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టాలనే డిమాండ్‌తో మహాసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నూతన జాతీయ విద్యావిధానం, రాజ్యాంగ విలువలు, ఫాసిజమ్ బుద్ధిజీవుల పాత్ర, మహిళల స్థితిగతులు, కర్తవ్యాలు, ప్రభుత్వ విధానాలు, ఆర్థిక సంక్షోభం, అంతర్జాతీయ పరిస్థితులు, ఫలితాలు, ప్రభావాలు అనే అంశాలపై ప్రొఫెసర్ బుర్ర రమేష్, ప్రొఫెసర్ చింతకింది కాశీం, ఎ.నరసింహారెడ్డి, ఎన్.వేణుగోపాల్, చందన చక్రవర్తి, పి.ప్రసాద్ వక్తలుగా, అతిథులుగా ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు రాష్ట్ర ప్రభుత్వం ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ఉపాధ్యాయ సంఘాలకు ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించడం ఇదే మొదటిసారి అని తెలిపారు. మహాసభలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, విశిష్ట అతిథులుగా మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, ధనసరి సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమాల్లో హెచ్‌ఎంలు రోజారాణి, శ్రీధర్, ఉపాధ్యాయులు అత్తె శ్రీనివాస్, రవి ప్రసాద్, భద్రయ్య, రమేష్ శర్మ, శ్రీరాములు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



కమలాపూర్: విద్యా, వైజ్ఞానిక రాష్ట్ర మహాసభల పోస్టర్లు ఆవిష్కరిస్తున్న తిరుపతి



నడికూడ : నడికూడ హైస్కూల్లో వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

నడికూడ: టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 11, 12 తేదీల్లో ఖమ్మంలో జరిగే రాష్ట విద్యా వైజ్ఞానిక మహాసభలను నిర్వహిస్తుంది. శుక్రవారం టీపీటీఎఫ్ రాష్ట ఉపాధ్యక్షుడు నన్నెబోయిన తిరుపతి, రాష్ట్ర కార్యదర్శి రావుల రమేష్ మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించి మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జయప్రకాష్ ,అన్నారెడ్డి, మురళీ, శ్రీనివాస్, నాగరాజు, హనుమంతరావు, కృపమ్మ, రవీందర్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

పైపులైన్ వేశారు..మట్టి పూడ్చడం మరిచారు

● ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



మట్టిని నింపకుండా నిర్లక్ష్యంగా వదిలేసిన గుంత

నడికూడ: మండలంలోని కంఠాత్మకూర్ శివారులోని ఇండియన్ పెట్రోల్‌బంక్ సమీపంలో స్థానిక రైతులు గత కొన్ని రోజుల క్రితం నీటి సరఫరా కోసం ఎలాంటి అనుమతి లేకుండా, పరకాల–అంబాల ప్రధాన రహదారిని తవ్వి పైప్‌లైన్ వేసుకున్నారు. మట్టి పూడ్చడంలో నిర్లక్ష్యం వహించడంతో ద్విచక్ర వాహనదారులు గుర్తించకపోవడంతో ప్రమాదాలకు గురవుతున్నట్లు స్థానికులు తెలుపుతున్నారు. శుక్రవారం ఉదయం స్కూటీపై వస్తున్న వ్యక్తి గుంతను గుర్తించక అదుపు తప్పి కింద పడిపోవడంతో గాయాలయ్యాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి గుంతను పూడ్చివేసి ప్రమాదాలను నివారించాలని వాహనదారులు కోరుతున్నారు.

సాఫ్ట్‌బాల్ పోటీలకు ఏర్పాట్లు పూర్తి



మాట్లాడుతున్న ధర్మప్రకాశ్

ధర్మసాగర్: స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఈ నెల 10, 11 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించే సాఫ్ట్‌బాల్ పోటీలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు హెచ్‌ఎం ధర్మప్రకాశ్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 9వ తెలంగాణ రాష్ట్రస్థాయి జూనియర్ బాలుర సాఫ్ట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు హనుమకొండ జెడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. తెలంగాణ సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ చైర్మన్ విశ్రాంత జిల్లా మెడికల్ అధికారి డాక్టర్ సాంబశివరావు అధ్యక్షతన జరిగే ప్రారంభ సమావేశానికి వరంగల్ డీసీపీ ఎంఏ బారీ విశిష్ట అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. క్రీడలు విజయవంతం చేసేందుకు వివిధ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసినట్లు ఆర్గనైజింగ్ కమిటీ బాధ్యులు రాజేందర్, సుమలత, ప్రసన్నలు తెలిపారు. ఈ క్రీడాపోటీల్లో జిల్లా, మండల, గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



రైతులకు మొక్కలు అందజేస్తున్న ప్రజ్వల్ సిబ్బంది

శాయంపేట : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రజ్వల్ పీయూ మేనేజర్ ప్రియాంక రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం నిర్వహిస్తున్నటువంటి నేల పునరుత్పాదక వ్యవసాయ ప్రాజెక్టు కార్యక్రమంలో భాగంగా నేల నిస్సారహిత స్థితిలో ఉన్నటువంటి నేలల్లో అదనపు ఆదాయం సమకూర్చేందుకు రైతులకు మామిడి మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రియాంకరెడ్డి మాట్లాడుతూ వరద నీటికి గురైన ముంపు ప్రాంతాలను నివారించడం కోసం గట్ల వెంబడి మొక్కలను పెంచుకోవాలని సూచించారు. అంతేకాకుండా అదనపు ఆదాయాన్ని సమకూర్చే పంటలైన మామిడి తోటలను సాగు చేయాలని సూచించారు. ఈ తోటలో మూడేళ్ల అంతర పంటగా వివిధ పంటలకు సాగు చేసుకోవచ్చని, అంతేకాకుండా దీని ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని నివారించవచ్చని తెలిపారు. ప్రజ్వల్ సంస్థ ద్వారా రైతులకు మొక్కలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రజ్వల్ క్షేత్ర సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూటీఎస్ ఆవిర్భావ వేడుకలు



విద్యారణ్యపురి: పీఆర్‌టీయూ టీఎస్ ఆవిర్భావ వేడుకలను శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమాన్ని వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఈదునూరి లక్ష్మారెడ్డి ప్రారంభించగా, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మండల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూటీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈదునూరి రవీందర్‌రెడ్డి, మహ్మద్‌అబ్దుల్ గఫార్ చేతుల మీదుగా అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్ మోతే తిరుపతిరెడ్డి, పూజారి నరేందర్ గైడ్, మహేందర్, ప్రసాప్‌సింగ్, సామల పట్టాభి, మోతే తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

హనుమకొండలో..

ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ టీఎస్ (పీఆర్టీయూటీఎస్) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హనుమకొండ మండల శాఖ అధ్యక్షుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఫలిత శ్రీహరి, వరంగల్ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ గఫార్ ప్రారంభించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ టీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఈదునూరి రవీందర్‌రెడ్డి, బాధ్యులు రాధాకిషన్, తిరునహరి శేషు, వరంగల్ శాఖ నుంచి పత్రిక సంపాదకవర్గ సభ్యుడు నందూరి వెంకటరామరాజు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు పట్టాభిరాం, వరంగల్ రూరల్ జిల్లా మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్, పానుగోటి అశోక్, ఎం.శ్రీనివాస్ పాల్గొన్నారు.

‘మహాలక్ష్మి’ దరఖాస్తుల పరిశీలన



మహాలక్ష్మి పథకం వివరాలను తనిఖీ చేస్తున్న స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్

శాయంపేట : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల్లో భాగంగా మహాలక్ష్మి పథకంపై అధికారులు ఇంటింటికి వెళ్లి డాటాను పరిశీలిస్తున్నారు. మండలంలోని పత్తిపాకలో శుక్రవారం మండల స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్ డాటా సేకరణను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను కంప్యూటర్ ఆపరేటర్లతో ఆన్‌లైన్ వివరాలను పొందుపర్చాలని, మహాలక్ష్మి పథకంలో మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో ఐదువేల మంది గ్యాస్ వివరాల నమోదు చేయాల్సిన జాబితా వచ్చిందన్నారు. గ్యాస్ వినియోగదారుల ఇళ్లకు వెళ్లి వారి నుంచి గ్యాస్ కన్స్యూమర్ నంబర్ ఏజెన్సీ వివరాలు, మొబైల్ నంబర్‌ను సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. గ్యాస్ వినియోగదారులు తమకు సహకరించాలని కోరారు. మండలంలోని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్‌ఎం, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తల వివరాలు నమోదు చేస్తున్నట్లు తెలి పారు. కార్యక్రమంలో ఎంపీఓ రంజిత్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలి

● మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి

ఆత్మకూరు: బీఆర్‌ఎస్ కార్యకర్తలు మనోధైర్యాన్ని కోల్పోవద్దని ఎప్పటికప్పుడు కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. హనుమకొండలో శుక్రవారం నియోజకవర్గ స్థాయి ఎంపీపీ, జెడ్పీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన పదేళ్లలో ప్రభుత్వ నిధులను సక్రమంగా వినియోగించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన మాజీ సర్పంచ్‌లు అభినందనీయులన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికలతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్‌ఎస్ సత్తా చాటాలన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. సమావేశంలో దామెర ఎంపీపీ కాగితాల శంకర్, జెడ్పీటీసీ కల్పన, దామెర వైస్‌ఎంపీపీ జాకీర్ అలీ పాల్గొన్నారు.

మంచినీటితో సంపూర్ణ ఆరోగ్యం



పాఠశాలలో మంచినీరు తాగుతున్న విద్యార్థులు

దామెర: మంచినీటిని తగిన మోతాదులో తీసుకోవడం ద్వారా ఆరోగ్య సమస్యలు తలెత్తవని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లకావత్ రాజేష్ కుమార్ సూచించారు. మండల కేంద్రంలోని పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు మంచినీటి ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుని శరీరంలో 60 శాతం నీరు ఉంటుందని అన్నారు. ఆహారంలో తీసుకున్న పోషకాలు, ఆక్సిజన్, ఇతర సమ్మేళనాలను తీసుకెళ్లడం కోసం మంచినీరు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి వ్యక్తి రోజుకు సగటున 3 లీటర్ల నీటిని తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కమలాకర్, వెంకట్ రెడ్డి, రమేష్ రెడ్డి, మాధవి, ఉమామహేశ్వర్, నజీర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వనజకు డాక్టరేట్



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ వాణిజ్యశాస్త్రం పరిశోధకురాలు అంబోజి వనజకు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ఆర్గనైజేషనల్ క్లైమెట్ ఇన్‌సర్వీస్ సెక్టార్ ఏ స్టడీ ఆఫ్ సెలక్ట్ హెల్త్‌కేర్ యూనిట్స్ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి వనజకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల విభాగం అధికారులు తెలిపారు. కామర్స్ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ సత్యవతి పర్యవేక్షణలో వనజ తన డాక్టరేట్ పూర్తిచేశారు.

పీవీకి భారతరత్న ఇవ్వడం హర్షణీయం



వేలేరు: సంబురాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

వేలేరు : మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న ఇవ్వడం హర్షణీయమని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సద్దాం హుస్సేన్ అన్నారు. ఈ సందర్భంగా వేలేరులో కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీవీ నరసింహారావు తన బాల్యంలో వేలేరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థి కావడం మండలానికే గర్వకారణమని అన్నారు. పీవీ బహుభాషాకోవిదుడిగా, గొప్ప రాజనీతిజ్ఞుడని, ఆర్థికవేత్తగా ఎన్నో సంస్కరణలు చేశాడని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు కారం శ్రీనివాస్‌రెడ్డి, అనిల్, ప్రశాంత్, సలీం మాలిక్, రణధీర్‌రెడ్డి పాల్గొన్నారు.

పీవీకి సముచిత స్థానం కల్పించింది

ఐనవోలు: తెలంగాణ బిడ్డ మాజీ ప్రధాని పీవీ నర్సింహారావుకు బీజేపీ ప్రభుత్వం భారతరత్న అవార్డుతో సత్కరించడం సంతోషంగా ఉందని బీజేపీ జిల్లా కార్యదర్శి గుండెకారి కోటేశ్వర్ ఓ ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పీవీ ఎనలేని సేవలందించినప్పటికీ ఆ పార్టీ నాయకులు వారికి విలువ ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్‌నాయకులు పీవీ అంతిమ సంస్కారాలు సరిగా చేయలేదని విమర్శించారు. పీవీ పార్థివదేహాన్ని కాంగ్రెస్ హైదరాబాద్ గాంధీ భవన్‌లోకి రానీయలేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీలో ఉన్నప్పుడు ఐదేళ్లు పరిపాలించిన మేధావి పీవీ అని ప్రశంసించారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం ఇస్తున్న అసోసియేషన్ నాయకులు

హన్మకొండ అర్బన్: పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టీఏపీఆర్‌పీఏ) రాష్ట్ర కార్యదర్శి పీఎల్‌ఎన్ రావు డిమాండ్ చేశారు. ఈమేరకు ఆల్ ఇండియా కోఆర్డినేషన్ కమిటీ, న్యూఢిల్లీ పిలుపు మేరకు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని దర్గా రోడ్డులోని రీజినల్ ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయం ఎదుట నాయకులు శుక్రవారం ధర్నా నిర్వహించి, కమిషనర్ ప్రణిత్ జోషికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీఎల్‌ఎన్ రావు మాట్లాడుతూ కనీస పింఛన్ నెలకు రూ.9వేలు అందజేయాలని, పెన్షనర్ల జీవిత భాగస్వామికి కూడా ఉచిత వైద్య సౌకర్యాలు కల్పించాలని సూచించారు. హయ్యర్ స్లాబ్‌కు ఆప్షన్ ఇచ్చిన వారి దరఖాస్తులను వెంటనే పరిశీలించి అధిక పింఛన్ వర్తింపజేయాలని కోరారు. కార్యక్రమంలో టీఏపీఆర్‌పీఏ గౌరవ అధ్యక్షుడు పెండ్యాల బ్రహ్మయ్య, ప్రధాన కార్యదర్శి నారాయణగిరి వీరన్న, ఆర్టీసీ అధ్యక్షులు ఉప్పు సమ్మయ్య, ముత్తిలింగం, మాధవరావు, నారాయణ, ఆనందం, వైఎస్ రావు, జగన్నాథం, సిరంగి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సీపీని కలిసిన ఇన్‌స్పెక్టర్లు

వరంగల్ క్రైం: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇటీవల పోస్టింగులు పొందిన ఇన్‌స్పెక్టర్లు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝాను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్లకు సీపీ అభినందనలు తెలిపారు. నిజాయితీతో విధులు నిర్వర్తిస్తూ న్యాయం జరుగుతుందనే భరోసాను బాధితులకు కల్పించి, ఫిర్యాదులకు తక్షణమే స్పందించాలని ఆయన సూచించారు. సీపీని కలిసిన వారిలో ఇన్‌స్పెక్టర్లు పి.మల్లయ్య, తుమ్మ గోపి, సతీష్, రమణమూర్తి, తదితరులు ఉన్నారు.

బాల్క సుమన్‌ను తక్షణమే అరెస్ట్ చేయాలి



హన్మకొండ చౌరస్తా: బాల్క సుమన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

హన్మకొండ చౌరస్తా: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచితంగా వ్యవహరించిన చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను తక్షణమే అరెస్ట్ చేసి, చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ డిమాండ్ చేసింది. ఈమేరకు నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝాకు లిఖిత పూర్వకంగా నాయకులు శుక్రవారం ఫిర్యాదు చేశారు. అనంతరం హనుమకొండలోని అశోకా జంక్షన్‌లో బాల్క సుమన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా లీగల్ సెల్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు తోట రాజ్‌కుమార్ మాట్లాడుతూ కేసీఆర్ దగ్గర బానిసలా బతుకుతున్న బాల్క సుమన్.. ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డిని దుర్భాషలాడడం అతని కుసంస్కారానికి నిదర్శనం అని విమర్శించారు. కార్యక్రమంలో తొగరు జగన్మోహన్‌రెడ్డి, నల్లా మహాత్మ, రావుల శ్రీనివాసరెడ్డి, పోతరాజు రవి, లడే రమేష్, పోసిని రవీందర్, ఆనంద్‌మోహన్, రాంమ్మోహన్‌రావు, సాజిద్‌పాషా, విజయ్ భాస్కర్ రెడ్డి, శ్రీనాథ్, మాడ సృజన్, అబ్బాస్ అలీ, అనిల్, నరేందర్, చిరంజీవి, షణ్ముక, సుకన్య, నివేదిత, సుజనా తదితరులు పాల్గొన్నారు.

సుమన్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

వరంగల్ లీగల్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి బీఆర్‌ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఉమ్మడి వరంగల్ జిల్లా లీగల్ సెల్ న్యాయవాదులు తెలిపారు. ఈమేరకు సీఎంకు సుమన్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సుమన్ అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ అదాలత్ జంక్షన్‌లో ఆయన దిష్టిబొమ్మను శుక్రవారం దహనం చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు వేముల రమేష్, కందుకూరి రజినీకాంత్, సిద్దం యుగేందర్, అరుణ్ ప్రసాద్, కునూరు రంజిత్‌కుమార్, ఆనంద్‌మోహన్, రాజకుమార్, రాజు, రవి, పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలతోనే వ్యాపారులకు గుర్తింపు



సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న సభ్యులు

వరంగల్: వ్యాపారంతో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వ్యాపారులకు సమాజంలో గుర్తింపు లభిస్తుందని దేశాయిపేట రోడ్డు వర్తక సంఘం అధ్యక్షుడు ఆడెపు రవీందర్ అన్నారు. దేశాయిపేట రోడ్డులోని ఓ ఫంక్షన్ హాల్‌లోని సంఘం 11వ సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 129సభ్యులతో వర్తక సంఘం ఏర్పాటు చేసి ప్రతి ఏడాది విరివిరిగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. అనంతరం సంఘంలో సభ్యులుగా ఉన్న దంపతులను సన్మానించి 10గ్రాముల బంగారం కాయిన్లను అందజేశారు. సంఘం ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్‌రెడ్డి, కోశాధికారి శిరుప మాధవ్‌కుమార్, సురేష్‌కుమార్ జోషి, ఎం.వి జయభాస్కర్ రెడ్డి, నాగరాజు, కె.అశోక్, బస్వరాజు కుమార్, రవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కేయూ రిజిస్ట్రార్‌కు సమ్మె నోటీస్ అందజేత



కేయూ క్యాంపస్: ఉద్యోగులు, కార్మికులకు ఆరేళ్లుగా వేతనాలు పెంచడంలో కాకతీయ యూనివర్సిటీ, ప్రభుత్వం నాన్చివేత ధోరణిని అవలంబిస్తోందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ ఆరోపించారు. ఈమేరకు కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డికి శుక్రవారం సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, పని భద్రత కల్పించాల డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ తెలంగాణ యూనివర్సిటీస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుతోట రామచందర్, ప్రధాన కార్యదర్శి దేశిని రవికుమార్, కోశాధికారి మొగిలి రాజేందర్, ఆఫీస్ బేరర్లు మధు, రాజు, శ్రీనివాస్, శోభ పాల్గొన్నారు.